క్లుప్తంగా

రామేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ప్రారంభం



టేకుపల్లి(మోపిదేవి): శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ బాల పార్వతీ సమేత రామేశ్వరస్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని టేకుపల్లి గ్రామంలో ఉదయం శ్రీ బాలా పార్వతీ సమేత రామేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు శ్రీ విజయేంద్ర సరస్వతీ కంచికామకోటిపీఠం అధిపతి తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. సాయంత్రం 7 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తు పూజ, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

పంటకాలువలో షట్లర్లకు మరమ్మతులు



కోడూరు: కోడూరు–అవనిగడ్డ ప్రధాన పంట కాలువకు ఉన్న షట్లర్ల మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మాచవరం నుంచి దింటి మెరక వరకు కాలువ పొడవునా ఉన్న అన్ని షట్లర్లను తొలగించి కొత్త షట్లర్లను ఏర్పాటు చేసేందుకు పనులు చేస్తున్నారు. ప్రధాన పంట కాలువల నుంచి బ్రాంచ్ కాలువలకు నీటిని మళ్లించేందుకు ఉపయోగపడే ఈ షట్లర్లు అనేక ప్రాంతాల్లో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయని, ఉన్నతాధికారుల ఆదేశాలతో నూతన షట్లర్లు బిగించనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వెల్డర్లు పాత షట్లర్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షించారు.

కోడూరులో మూతపడిన దుకాణాలు



కోడూరు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ను పురస్కరించుకుని పోలీసులు కోడూరులో ప్రత్యేక నిబంధనలు విధించారు. ముందస్తు చర్యల పేరుతో పోలీసులు ఉదయం నుంచే ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ జనాల గుమికూడకుండా లౌడ్ స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేశారు. దుకాణాలను సైతం తెరవడానికి వీలు లేదంటూ వ్యాపారులకు ఆదేశాలిచ్చారు. పోలీసుల నిబంధనలతో మంగళవారం కోడూరులో అన్ని వ్యాపార సంస్థలు మూతబడ్డాయి. టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్, కూరగాయల దుకాణాలను కూడా పోలీసులు మూత వేయించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కూడా అధికారులు ఈ నిబంధనలు అమలు చేసేందుకు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు.

ఆరుద్రకు ఘన నివాళి



గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్ర, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బందరులో కొల్లు రవీంద్ర విజయం



రిటర్నింగ్ అధికారి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనట్టు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కొల్లు రవీంద్ర

వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)పై 50,242 ఓట్ల ఆధిక్యతతో గెలుపు

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అనంతరం 9 గంటలకు ఈవీఎంల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమైంది. నియోజకవర్గంలో 1,96,680 మంది ఓటర్లు ఉండగా 205 పోలింగ్ బూత్‌ల ద్వారా ఎన్నిక నిర్వహించారు. వీరిలో 1,61,109 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 78,103 మంది పురుషులు, 83,001 మంది మహిళలు, ఐదుగురు ఇతరులు ఉన్నారు. మొత్తం 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. పోస్టల్ ఓట్లు 3,977 ఓట్లు ఉండగా 3,626 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 2,584 ఓట్లు టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు రాగా, 1042 ఓట్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు వచ్చాయి. ఉదయం నుంచి ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపులో కొల్లు రవీంద్ర ఆధిక్యత కనబరిచారు. టీడీపీ అభ్యర్థికి 1,02,460 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) 53,760 ఓట్లు వచ్చాయి. మొత్తంగా కొల్లు రవీంద్రకు 1,05,044 ఓట్లు రాగా, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు 54,802 ఓట్లు వచ్చాయి. దీంతో కొల్లు రవీంద్ర 50,242 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొల్లు రవీంద్ర విజయం సాధించటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

మచిలీపట్నం నియోజకవర్గం రౌండ్ల వారీ వివరాలు

రౌండ్	కొల్లు రవీంద్ర (టీడీపీ)	పేర్ని కృష్ణమూర్తి కృష్ణమూర్తి (కిట్టు) వైఎస్సార్ సీపీ	వ్యత్యాసం
1	6691	4712	1979
2	6012	3313	2699
3	7213	3496	3717
4	7112	2945	4167
5	6315	3876	2439
6	7979	3413	4566
7	7270	3196	4074
8	7055	2587	4468
9	6899	3364	3535
10	8415	4243	4172
11	7818	3515	4303
12	7100	4619	2481
13	6196	3885	2311
14	6523	3900	2623
15	3862	2696	1166
పోస్టల్ ఓట్లు	2584	1042	1542
మొత్తం	1,05,044	54,802	50,242

అవనిగడ్డలో జనసేన గెలుపు



ఆర్‌వో నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బుద్ధప్రసాద్

- 44,748 భారీ మెజారిటీతో బుద్ధప్రసాద్ విజయం
- ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యత కనబరచిన జనసేన

అవనిగడ్డ: అవనిగడ్డ శాసనసభ స్థానాన్ని జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ కైవశం చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుపై బుద్ధప్రసాద్ 44,748 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. గత నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో మొత్తం 1,82,991 ఓట్లు పోలవగా జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 1,10,586 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకి 65,851 ఓట్లు లభించాయి. దీంతో 44,735 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్టు ఆర్‌ఓ బాలసుబ్రహ్మణ్యం ప్రకటించారు. అనంతరం బుద్ధప్రసాద్‌కు ఆర్‌ఓ బాలసుబ్రహ్మణ్యం గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు. జనసేన విజయంతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బుద్ధప్రసాద్‌ని కలుసుకుని అభినందించారు.

జాతీయ పార్టీల కంటే నోటాకే ఎక్కువ

అవనిగడ్డ: అవనిగడ్డ శాసనసభ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీఎస్పీ కంటే నోటాకే ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. గత నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లతో కలుపుకొని మొత్తం 1,86,465 ఓట్లు పోలవగా వీటిలో 20 ఓట్లను చెల్లనివిగా పరిగణించారు. మిగిలిన వాటిలో ఎమ్మెల్యేగా ఎన్నికైన జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 1,13,460 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకు 67,026 ఓట్లు వచ్చాయి. తరువాత స్థానంలో నోటాకు 1,952 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తికి 1,068, ఇండిపెండెంట్ అభ్యర్థి బోయిన బుద్ధప్రసాద్‌కు 689, బీఎస్పీ అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావుకు 436, జైభీం పార్టీ అభ్యర్థి సముద్రాల అంబేడ్కర్‌కు 420, ముంగర వెంకట నాంచారయ్యకు 345, వెంట్రప్రగడ ఆనంద్ కుమార్‌కు 313, నీలా మనోహర్‌బాబుకి 27, తానంకి చంటికి 190, మత్తి పుష్పకుమార్‌కు 184, నాదెళ్ళ గిరిధర్‌నాయుడుకి 125 ఓట్లు వచ్చాయి.

రౌండ్	జనసేన	వైఎస్సార్‌సీపీ	మెజారిటీ
1వ రౌండ్	5,636	3,354	2,2282
2వ రౌండ్	10,325	7,090	3,235
3వ రౌండ్	15,489	10,741	4,748
4వ రౌండ్	20,629	14,819	5,810
5వ రౌండ్	27,205	18,217	8,988
6వ రౌండ్	33,382	22,245	11,137
7వ రౌండ్	38,811	25,947	12,864
8వ రౌండ్	44,741	29,672	15,069
9వ రౌండ్	50,311	32,700	17,611
10వ రౌండ్	56,750	35,648	21,102
11వ రౌండ్	63,289	38,434	24,855
12వ రౌండ్	69,936	41,376	28,560
13వ రౌండ్	76,903	45,213	31,690
14వ రౌండ్	82,752	48,528	34,224
15వ రౌండ్	87,361	51,648	35,713
16వ రౌండ్	92,815	54,430	38,385
17వ రౌండ్	99,963	57,929	42,034
18వ రౌండ్	1,05,272	62,022	43,250
19వ రౌండ్	1,10,586	65,851	44,735

పోస్టల్ బ్యాలెట్‌లోనూ జనసేన ఆధిక్యం

పోస్టల్ బ్యాలెట్‌లోనూ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ఆధిక్యత కనబరిచారు. ఆయనకు 2,501 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకి 884 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి అందెకు 25, బీఎస్పీ అభ్యర్థి నాగేశ్వరరావుకు 13, సముద్రాల అంబేడ్కర్‌కు 6, నాదెళ్ళ గిరిధర్ నాయుడుకు 2, మిగిలిన అభ్యర్థులకు ఒకటి చొప్పున వచ్చాయి.

అలరించిన నృత్య ప్రదర్శన



భక్తులను ఆకట్టుకున్న ఆంధ్ర నృత్యప్రదర్శన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్య బృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

యనమలకుదురులో మహా నందీశ్వరస్వామికి అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పెడన ఎమ్మెల్యేగా కాగిత కృష్ణప్రసాద్



పెడన ఎన్నికల ఆర్వో వెంకటరమణ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కాగిత కృష్ణప్రసాద్

వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రాముపై 37,663 ఓట్ల మెజార్టీతో గెలుపు

పెడన: పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా కాగిత కృష్ణప్రసాద్ ఎన్నికయ్యారు. 1952 నుంచి ఇప్పటి వరకు గతంలో మల్లేశ్వరం పేరుతో, ప్రస్తుతం పెడన పేరుతో ఉన్న ఈ నియోజకవర్గానికి 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు గెలుపొందిన వారిలో 8వ వ్యక్తిగా కృష్ణప్రసాద్ రికార్డుకు ఎక్కారు. ఈ నియోజకవర్గంలో గతంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కాగిత వెంకట్రావు తనయుడైన కృష్ణప్రసాద్ మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం మచిలీపట్నం మండలం రుద్రవరంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్‌కు 89,728 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)కు 52,560 ఓట్లు రాగా మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి శొంఠి నాగరాజుకు 1,337ఓట్లు, నోటాకు 1,335 ఓట్లు రావడం విశేషం. ఇతర అభ్యర్థులయిన బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఈడే కాశీవిశ్వేశ్వరరావుకు 438, యుగతులసీ పార్టీ అభ్యర్థి కాట్రగడ్డ విష్ణుమూర్తికి 428, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిని సబ్బిశెట్టి రేవతిదేవికి 428, స్వతంత్ర అభ్యర్థులు కాగిత శ్రీహరికృష్ణప్రసాద్‌కు 185, జమదగ్ని రాజులపాటి 185, ఎస్‌వీ బాబు 719, సేనాపతి గోపి 209 ఓట్లు వచ్చాయి. కాగిత కృష్ణప్రసాద్ తన సమీప అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)పై 37,168 ఓట్ల మెజార్టీ ఈవీఎంల ద్వారా వచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీకి 1,010 ఓట్లు పోలవగా వైఎస్సార్ సీపీకి 507ఓట్లు వచ్చాయి. వెరసి టీడీపీకి 90,730 ఓట్లు రాగా వైఎస్సార్ సీపీకి 53,067 ఓట్లు పోలయ్యాయి. 37,663 ఓట్ల మెజార్టీతో కాగిత కృష్ణప్రసాద్ విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ 1708 రాగా వీటిల్లో టీడీపీకి 1,010, వైఎస్సార్ సీపీకి 507 పోలయ్యాయి. 191 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

పెడనలో రౌండ్ల వారీగా మెజార్టీ

రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ	మెజారిటీ
1	2,259	4,840	2,581
2	2,970	6,292	3,322
3	3,489	5,536	2,047
4	3,372	4,942	1,570
5	3,053	4,797	1,744
6	2,600	4,260	1,660
7	3,167	5,189	2,022
8	4,197	6,746	2,549
9	3,909	7,668	3,759
10	3,010	5,924	2,914
11	3,458	6,122	2,664
12	4,379	7,021	2,642
13	2,976	4,896	1,920
14	3,835	6,399	2,564
15	4,299	6,678	2,379
16	1,587	2,418	831
మొత్తం	52,260	89,728	37,168

పోలీసుల పటిష్ట బందోబస్తు

- ప్రధాన పార్టీ అభ్యర్థుల కార్యాలయాల ముందు ఇనుప కంచెల ఏర్పాటు
- దుకాణాల మూసివేత

అవనిగడ్డ: ఎన్నికల ఫలితాల విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ నేతృత్వంలో ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్‌సీపీ, జనసేన కార్యాలయాల ముందు ప్రత్యేక ఇనుపకంచెలు ఏర్పాటు చేశారు. కొత్త వ్యక్తులు లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. ముందస్తు జాగ్రత్తగా వాణిజ్య దుకాణాలు, హోటళ్లు, ఇతర దుకాణాలను మూసివేయించారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఇనుప కంచె

ఈవీఎం మొరాయింపు–మరమ్మతు అనంతరం లెక్కింపు

పెడన: పెడన నియోజకవర్గానికి సంబంధించి 216 బూత్‌లుండగా 14 టేబుళ్లు ఏర్పాటు చేసి ఒక్కో టేబుల్‌కు ఒక్కో బూత్‌ను లెక్కించారు. 215 బూత్‌లలో ఓట్లను లెక్కించి ఒక బూత్‌లో ఓట్లను లెక్కించలేదు. నాలుగో రౌండ్‌లో మొదటి టేబుల్‌కు సంబంధించిన 43వ బూత్‌కు చెందిన ఈవీఎంను లెక్కించలేదు. గూడూరు మండలం కంకటావ జెడ్పీహెచ్‌ఎస్ తూర్పువైపు బూత్‌కు చెందిన ఆ ఈవీఎం మొరాయించడంతో దానికి మరమ్మతు చేయించిన అనంతరం చివరలో లెక్కపెట్టారు. పోస్టల్ బ్యాలెట్ 1708 రాగా వీటిల్లో టీడీపీకి 1,010, వైఎస్సార్ సీపీకి 507 పోలయ్యాయి. మిగిలిన 191 ఓట్లు ఇతర పార్టీలు వారికి, చెల్లుబాటు కానివి ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి టీడీపీకి 91,394 ఓట్లు రాగా వైఎస్సార్ సీపీకి 53,271 ఓట్లు వచ్చాయి. మొత్తం మీద టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉప్పాల రాముపై 38,123 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ పురస్కరించుకుని మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల ఫలితాల ప్రకటన నేపథ్యంలో నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144, యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. అత్యవసర సర్వీసులైన మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన సాధారణ దుకాణాలన్నింటిని మూసివేయించారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించగలిగారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

కృష్ణా యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపు దృశ్యాలు



రౌండ్ల వారీగా ఓట్ల వివరాలను వెల్లడిస్తున్న పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ



పెడన నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ద్వారా వచ్చిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



క్లుప్తంగా

రామేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ప్రారంభం



టేకుపల్లి(మోపిదేవి): శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ బాల పార్వతీ సమేత రామేశ్వరస్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని టేకుపల్లి గ్రామంలో ఉదయం శ్రీ బాలా పార్వతీ సమేత రామేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు శ్రీ విజయేంద్ర సరస్వతీ కంచికామకోటిపీఠం అధిపతి తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. సాయంత్రం 7 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తు పూజ, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

పంటకాలువలో షట్టర్లకు మరమ్మతులు



కోడూరు: కోడూరు–అవనిగడ్డ ప్రధాన పంట కాలువకు ఉన్న షట్టర్ల మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మాచవరం నుంచి దింటి మెరక వరకు కాలువ పొడవునా ఉన్న అన్ని షట్టర్లను తొలగించి కొత్త షట్టర్లను ఏర్పాటు చేసేందుకు పనులు చేస్తున్నారు. ప్రధాన పంట కాలువల నుంచి బ్రాంచ్ కాలువలకు నీటిని మళ్లించేందుకు ఉపయోగపడే ఈ షట్టర్లు అనేక ప్రాంతాల్లో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయని, ఉన్నతాధికారుల ఆదేశాలతో నూతన షట్టర్లు బిగించనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వెల్డర్లు పాత షట్టర్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షించారు.

కోడూరులో మూతపడిన దుకాణాలు



కోడూరు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ను పురస్కరించుకుని పోలీసులు కోడూరులో ప్రత్యేక నిబంధనలు విధించారు. ముందస్తు చర్యల పేరుతో పోలీసులు ఉదయం నుంచే ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ జనాల గుమి కూడకుండా లౌడ్ స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేశారు. దుకాణాలను సైతం తెరవడానికి వీలు లేదంటూ వ్యాపారులకు ఆదేశాలిచ్చారు. పోలీసుల నిబంధనలతో మంగళవారం కోడూరులో అన్ని వ్యాపార సంస్థలు మూతబడ్డాయి. టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్, కూరగాయల దుకాణాలను కూడా పోలీసులు మూత వేయించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కూడా అధికారులు ఈ నిబంధనలు అమలు చేసేందుకు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు.

ఆరుద్రకు ఘన నివాళి



గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్రద, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బందరులో కొల్లు రవీంద్ర విజయం



రిటర్నింగ్ అధికారి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనట్టు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కొల్లు రవీంద్ర

వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)పై 50,242 ఓట్ల ఆధిక్యతతో గెలుపు

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అనంతరం 9 గంటలకు ఈవీఎంల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమైంది. నియోజకవర్గంలో 1,96,680 మంది ఓటర్లు ఉండగా 205 పోలింగ్ బూత్‌ల ద్వారా ఎన్నిక నిర్వహించారు. వీరిలో 1,61,109 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 78,103 మంది పురుషులు, 83,001 మంది మహిళలు, ఐదుగురు ఇతరులు ఉన్నారు. మొత్తం 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. పోస్టల్ ఓట్లు 3,977 ఓట్లు ఉండగా 3,626 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 2,584 ఓట్లు టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు రాగా, 1042 ఓట్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు వచ్చాయి. ఉదయం నుంచి ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపులో కొల్లు రవీంద్ర ఆధిక్యత కనబరిచారు. టీడీపీ అభ్యర్థికి 1,02,460 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) 53,760 ఓట్లు వచ్చాయి. మొత్తంగా కొల్లు రవీంద్రకు 1,05,044 ఓట్లు రాగా, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు 54,802 ఓట్లు వచ్చాయి. దీంతో కొల్లు రవీంద్ర 50,242 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొల్లు రవీంద్ర విజయం సాధించటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

మచిలీపట్నం నియోజకవర్గం రౌండ్ల వారీ వివరాలు

రౌండ్	కొల్లు రవీంద్ర (టీడీపీ)	పేర్ని కృష్ణమూర్తి కృష్ణమూర్తి (కిట్టు) వైఎస్సార్ సీపీ	వ్యత్యాసం
1	6691	4712	1979
2	6012	3313	2699
3	7213	3496	3717
4	7112	2945	4167
5	6315	3876	2439
6	7979	3413	4566
7	7270	3196	4074
8	7055	2587	4468
9	6899	3364	3535
10	8415	4243	4172
11	7818	3515	4303
12	7100	4619	2481
13	6196	3885	2311
14	6523	3900	2623
15	3862	2696	1166
పోస్టల్ ఓట్లు	2584	1042	1542
మొత్తం	1,05,044	54,802	50,242

పెడన ఎమ్మెల్యేగా కాగిత కృష్ణప్రసాద్



పెడన ఎన్నికల ఆర్వో వెంకటరమణ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కాగిత కృష్ణప్రసాద్

వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రాముపై 37,663 ఓట్ల మెజార్టీతో గెలుపు

పెడన: పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా కాగిత కృష్ణప్రసాద్ ఎన్నికయ్యారు. 1952 నుంచి ఇప్పటి వరకు గతంలో మల్లేశ్వరం పేరుతో, ప్రస్తుతం పెడన పేరుతో ఉన్న ఈ నియోజకవర్గానికి 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు గెలుపొందిన వారిలో 8వ వ్యక్తిగా కృష్ణప్రసాద్ రికార్డుకు ఎక్కారు. ఈ నియోజకవర్గంలో గతంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కాగిత వెంకట్రావు తనయుడైన కృష్ణప్రసాద్ మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం మచిలీపట్నం మండలం రుద్రవరంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్‌కు 89,728 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)కు 52,560 ఓట్లు రాగా మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి శొంఠి నాగరాజుకు 1,337ఓట్లు, నోటాకు 1,335 ఓట్లు రావడం విశేషం. ఇతర అభ్యర్థులయిన బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఈడే కాశీవిశ్వేశ్వరరావుకు 438, యుగతులసీ పార్టీ అభ్యర్థి కాట్రగడ్డ విష్ణుమూర్తికి 428, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిని సబ్బిశెట్టి రేవతిదేవికి 428, స్వతంత్ర అభ్యర్థులు కాగిత శ్రీహరికృష్ణప్రసాద్‌కు 185, జమదగ్ని రాజుల పాటి 185, ఎస్‌వీ బాబు 719, సేనాపతి గోపి 209 ఓట్లు వచ్చాయి. కాగిత కృష్ణప్రసాద్ తన సమీప అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)పై 37,168 ఓట్ల మెజార్టీ ఈవీఎంల ద్వారా వచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీకి 1,010 ఓట్లు పోలవగా వైఎస్సార్ సీపీకి 507ఓట్లు వచ్చాయి. వెరసి టీడీపీకి 90,730 ఓట్లు రాగా వైఎస్సార్ సీపీకి 53,067 ఓట్లు పోలయ్యాయి. 37,663 ఓట్ల మెజార్టీతో కాగిత కృష్ణప్రసాద్ విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ 1708 రాగా వీటిల్లో టీడీపీకి 1,010, వైఎస్సార్ సీపీకి 507 పోలయ్యాయి. 191 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

పెడనలో రౌండ్ల వారీగా మెజార్టీ

రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ	మెజారిటీ
1	2,259	4,840	2,581
2	2,970	6,292	3,322
3	3,489	5,536	2,047
4	3,372	4,942	1,570
5	3,053	4,797	1,744
6	2,600	4,260	1,660
7	3,167	5,189	2,022
8	4,197	6,746	2,549
9	3,909	7,668	3,759
10	3,010	5,924	2,914
11	3,458	6,122	2,664
12	4,379	7,021	2,642
13	2,976	4,896	1,920
14	3,835	6,399	2,564
15	4,299	6,678	2,379
16	1,587	2,418	831
మొత్తం	52,260	89,728	37,168

అవనిగడ్డలో జనసేన గెలుపు



ఆర్వో నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బుద్ధప్రసాద్

- 44,748 భారీ మెజారిటీతో బుద్ధప్రసాద్ విజయం
- ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యత కనబరచిన జనసేన

అవనిగడ్డ: అవనిగడ్డ శాసనసభ స్థానాన్ని జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ కైవశం చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుపై బుద్ధప్రసాద్ 44,748 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. గత నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో మొత్తం 1,82,991 ఓట్లు పోలవగా జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 1,10,586 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకి 65,851 ఓట్లు లభించాయి. దీంతో 44,735 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్టు ఆర్‌ఓ బాలసుబ్రహ్మణ్యం ప్రకటించారు. అనంతరం బుద్ధప్రసాద్‌కు ఆర్‌ఓ బాలసుబ్రహ్మణ్యం గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు. జనసేన విజయంతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బుద్ధప్రసాద్‌ని కలుసుకుని అభినందించారు.

జాతీయ పార్టీల కంటే నోటాకే ఎక్కువ

అవనిగడ్డ: అవనిగడ్డ శాసనసభ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీఎస్పీ కంటే నోటాకే ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. గత నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లతో కలుపుకొని మొత్తం 1,86,465 ఓట్లు పోలవగా వీటిలో 20 ఓట్లను చెల్లనివిగా పరిగణించారు. మిగిలిన వాటిలో ఎమ్మెల్యేగా ఎన్నికైన జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 1,13,460 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకు 67,026 ఓట్లు వచ్చాయి. తరువాత స్థానంలో నోటాకు 1,952 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తికి 1,068, ఇండిపెండెంట్ అభ్యర్థి బోయిన బుద్ధప్రసాద్‌కు 689, బీఎస్పీ అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావుకు 436, జైభీం పార్టీ అభ్యర్థి సముద్రాల అంబేద్కర్‌కు 420, ముంగర వెంకట నాంచారయ్యకు 345, వెంట్రప్రగడ ఆనంద్ కుమార్‌కు 313, నీలా మనోహర్‌బాబుకి 27, తానంకి చంటికి 190, మత్తి పుష్పకుమార్‌కు 184, నాదెళ్ళ గిరిధర్‌నాయుడుకి 125 ఓట్లు వచ్చాయి.

రౌండ్	జనసేన	వైఎస్సార్‌సీపీ	మెజారిటీ
1వ రౌండ్	5,636	3,354	2,2282
2వ రౌండ్	10,325	7,090	3,235
3వ రౌండ్	15,489	10,741	4,748
4వ రౌండ్	20,629	14,819	5,810
5వ రౌండ్	27,205	18,217	8,988
6వ రౌండ్	33,382	22,245	11,137
7వ రౌండ్	38,811	25,947	12,864
8వ రౌండ్	44,741	29,672	15,069
9వ రౌండ్	50,311	32,700	17,611
10వ రౌండ్	56,750	35,648	21,102
11వ రౌండ్	63,289	38,434	24,855
12వ రౌండ్	69,936	41,376	28,560
13వ రౌండ్	76,903	45,213	31,690
14వ రౌండ్	82,752	48,528	34,224
15వ రౌండ్	87,361	51,648	35,713
16వ రౌండ్	92,815	54,430	38,385
17వ రౌండ్	99,963	57,929	42,034
18వ రౌండ్	1,05,272	62,022	43,250
19వ రౌండ్	1,10,586	65,851	44,735

పోస్టల్ బ్యాలెట్‌లోనూ జనసేన ఆధిక్యం

పోస్టల్ బ్యాలెట్‌లోనూ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ఆధిక్యత కనబరిచారు. ఆయనకు 2,501 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకి 884 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి అందెకు 25, బీఎస్పీ అభ్యర్థి నాగేశ్వరరావుకు 13, సముద్రాల అంబేద్కర్‌కు 6, నాదెళ్ళ గిరిధర్ నాయుడుకు 2, మిగిలిన అభ్యర్థులకు ఒకటి చొప్పున వచ్చాయి.

పోలీసుల పటిష్ట బందోబస్తు

- ప్రధాన పార్టీ అభ్యర్థుల కార్యాలయాల ముందు ఇనుప కంచెల ఏర్పాటు
- దుకాణాల మూసివేత



వైఎస్సార్‌సీపీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఇనుప కంచె

అవనిగడ్డ: ఎన్నికల ఫలితాల విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ నేతృత్వంలో ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్‌సీపీ, జనసేన కార్యాలయాల ముందు ప్రత్యేక ఇనుపకంచెలు ఏర్పాటు చేశారు. కొత్త వ్యక్తులు లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. ముందస్తు జాగ్రత్తగా వాణిజ్య దుకాణాలు, హోటళ్లు, ఇతర దుకాణాలను మూసివేయించారు.

ఈవీఎం మొరాయింపు–మరమ్మతు అనంతరం లెక్కింపు

పెడన: పెడన నియోజకవర్గానికి సంబంధించి 216 బూత్‌లుండగా 14 టేబుళ్లు ఏర్పాటు చేసి ఒక్కో టేబుల్‌కు ఒక్కో బూత్‌ను లెక్కించారు. 215 బూత్‌లలో ఓట్లను లెక్కించి ఒక బూత్‌లో ఓట్లను లెక్కించలేదు. నాలుగో రౌండ్‌లో మొదటి టేబుల్‌కు సంబంధించిన 43వ బూత్‌కు చెందిన ఈవీఎంను లెక్కించలేదు. గూడూరు మండలం కంకటావ జెడ్పీహెచ్ఎస్ తూర్పువైపు బూత్‌కు చెందిన ఆ ఈవీఎం మొరాయించడంతో దానికి మరమ్మతు చేయించిన అనంతరం చివరలో లెక్కపెట్టారు. పోస్టల్ బ్యాలెట్ 1708 రాగా వీటిల్లో టీడీపీకి 1,010, వైఎస్సార్ సీపీకి 507 పోలయ్యాయి. మిగిలిన 191 ఓట్లు ఇతర పార్టీలు వారికి, చెల్లుబాటు కానివి ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి టీడీపీకి 91,394 ఓట్లు రాగా వైఎస్సార్ సీపీకి 53,271 ఓట్లు వచ్చాయి. మొత్తం మీద టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉప్పాల రాముపై 38,123 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.

అలరించిన నృత్య ప్రదర్శన



భక్తులను ఆకట్టుకున్న ఆంధ్ర నృత్యప్రదర్శన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్య బృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

యనమలకుదురులో మహా నందీశ్వరస్వామికి అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ పురస్కరించుకుని మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల ఫలితాల ప్రకటన నేపథ్యంలో నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144, యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. అత్యవసర సర్వీసులైన మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన సాధారణ దుకాణాలన్నింటిని మూసివేయించారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించగలిగారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

కృష్ణా యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపు దృశ్యాలు



రౌండ్ల వారీగా ఓట్ల వివరాలను వెల్లడిస్తున్న పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ



పెడన నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ద్వారా వచ్చిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

